
నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com, www.facebook.com/ntnipuna
I పోటీపరీక్షల ప్రత్యేకం
శుక్రవారం 6 అక్టోబర్ 2023
గ్రూప్స్ ప్రత్యేకం
నిపుణ
నమస్తే తెలంగాణ
Telangana Today

# విభజించి.. పాలించి.. విడగొట్టి

**భారతదేశ జాతీయోద్యమం - దేశ విభజన, స్వాతంత్య్రం - 1939 -47**



- 1939లో 2వ ప్రపంచయుద్ధం మొదలైనప్పుడు దేశంలోని పలు రాష్ట్రాలు కాంగ్రెస్ పాలనలో ఉన్నాయి.
- భారతీయులకు స్వయం పరిపాలన సిద్ధాంతాన్ని అధికారం కొంత మేరకైనా ఇవ్వాలని ఆంగ్లేయ ప్రభుత్వం అంగీకరించింది.
- 1935లో బ్రిటిష్ పార్లమెంట్ భారత ప్రభుత్వ చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించి వీటిలో గెలిచిన పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చు.
- అయితే ఓటు వేసే అధికారాన్ని జనాభాలో చాలా కొద్దిమందికే ఇచ్చారు. రాష్ట్ర శాసన సభలకు 12%, కేంద్ర సభకు 1% మందికే ఓటు హక్కు లభించింది.
- బ్రిటిష్ ఇండియాలోని 11 రాష్ట్రాల్లో 1937లో ఎన్నికలు నిర్వహించినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది.
- 11 రాష్ట్రాలకు 8 రాష్ట్రాల్లో కాంగ్రెస్ 'ప్రధాన మంత్రులు' ఎన్నికయ్యారు.
- వీళ్లు బ్రిటిష్ గవర్నర్ పర్యవేక్షణలో పనిచేశారు.
- కాంగ్రెస్ నాయకుల ముందు గల ఒక పెద్ద సమస్య జర్మనీ, జపాన్, ఇటలీ, ఇతర దేశాల కూటమికి వ్యతిరేకంగా ఆంగ్లేయులు చేస్తున్న యుద్ధానికి సహాయపడాలా?
- కాంగ్రెస్ ప్రభుత్వాలను కనీసం సంప్రదించకుండానే బ్రిటన్ యుద్ధంలో భారతదేశం పాలుపంచుకుంటుందని నిర్ణయం తీసుకుంది.
- యుద్ధంలో సహాయపడటానికి, పడకపోవడానికి అనేక కారణాలున్నాయి. ఈ సమస్యలతో కాంగ్రెస్ సతమతమైపోయింది.
- అనేక మంది కాంగ్రెస్ నాయకులు హిట్లర్‌ని, ముస్సోలినీని, ఫాసిజాన్ని వ్యతిరేకించారు.
- ఇతర స్వతంత్ర దేశాలను జయించటానికి ప్రయత్నిస్తున్న ఫాసిస్టు శక్తులను ఎదుర్కోవాలన్న కృత నిశ్చయంతో వాళ్లు ఉన్నారు.
- భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్య్రం (కనీసం మాట అయినా) ఇవ్వకుండా ఫాసిస్టులపై తమ పోరాటంలో భారతదేశ మద్దతు ఇవ్వాలని కోరుకోవడంలో అవలంబిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను బ్రిటిష్ ప్రభుత్వం గుర్తిస్తుందని కాంగ్రెస్ ఆశించింది.
- బ్రిటిష్ వారు దీన్ని గుర్తించారు. కానీ తాము నిర్మించిన సామ్రాజ్యాన్ని వదులుకోవటం వాళ్లకు చాలా కష్టంగా అనిపించింది.
- యుద్ధ సమయంలో కన్జర్వేటివ్ పార్టీకి చెందిన విన్‌స్టన్ చర్చిల్ ప్రధానమంత్రిగా సంకీర్ణ ప్రభుత్వం ఉండేది.
- సాధ్యమైనంత కాలం తమ సామ్రాజ్యాన్ని నిలుపుకోవాలని కన్జర్వేటివ్‌లు ప్రయత్నించారు.
- కన్జర్వేటివ్‌లతో పోలిస్తే భారతీయులు స్వాతంత్య్రం పొందడానికి లేబర్ పార్టీ ఎక్కువ సుముఖంగా ఉంది.
- బ్రిటిష్ సామ్రాజ్యం కింద భారతదేశానికి డొమినియన్ ప్రతిపత్తి ఇవ్వటానికి బ్రిటిష్ వాళ్లు సంసిద్ధంగా ఉన్నారు. కానీ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్యం కోరింది.
- అంతేకాకుండా కేంద్రంలో కూడా జాతీయ ప్రభుత్వాన్ని వెంటనే ఏర్పరచాలని కాంగ్రెస్ కోరింది.
- భారతదేశంలో అనేక ఇతర సమూహాల ప్రయోజనాలను కాపాడాలి కాబట్టి బ్రిటన్ దీనికి అభ్యంతరం పెట్టింది.
- కాంగ్రెస్ భారతీయులందరికీ ప్రాతినిధ్యం వహించటం లేదని (ఉదాహరణకు ముస్లింలకు) బ్రిటన్ భావం.
- అనేక మంది భారతీయుల ప్రయోజనాలను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదని వాటిని కాపాడాల్సిన బాధ్యత తమపైన ఉన్నదని బ్రిటన్ భావించింది.
- బ్రిటన్ మొండిపట్టుతో విసిగిపోయిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వైదొలగాలని నిర్ణయించింది.
- 1937లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు 1939 అక్టోబర్‌లో రాజీనామా చేశాయి.
- యుద్ధంలో గెలవటంపై దృష్టి కేంద్రీకరించటానికి వీలుగా శాంతిభద్రతలను కాపాడటానికి ప్రభుత్వం యుద్ధ సమయంలో ప్రత్యేక అధికారాలను పొందింది.
- ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన ఎవరినైనా వెంటనే జైలుకి పంపించి, కోర్టుకి వెళ్లకుండా కావలసినంత కాలం బందీగా ఉండవచ్చు.
- వాక్ స్వాతంత్య్రాన్ని కూడా పరిమితం చేశారు.
- యుద్ధం ముగిసిన తర్వాత పాలకులు స్వాతంత్య్రం ప్రకటించేలా ఒత్తిడి తీసుకురావడానికి 1940, 1941 సంవత్సరాల్లో కాంగ్రెస్ అనేక సత్యాగ్రహాలను చేపట్టింది.
- పెద్ద ప్రజా ఉద్యమం ఏదీ ఆ కాలంలో చేపట్టలేదు.

**దేశ ప్రజలకు ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారు?**

- నిరాశతో తమ పాలనపై తిరగబడుతున్న భారతీయులతో ఎలా వ్యవహరించాలో బ్రిటన్‌కు తెలియలేదు.
- ప్రజలపై కాంగ్రెస్‌కు ఉన్న పట్టు బలహీనపడేలా చేసి దాన్ని దండించటానికి గల మార్గాల కోసం చూశారు.
- 'విభజించి పాలించు' అనే సిద్ధాంతాన్ని వాళ్లు పూర్తిస్థాయిలో అమలు చేశారు.
- ఈ దిశగా బ్రిటిష్ ప్రభుత్వం ముస్లింలీగ్ ప్రణాళికలకు మద్దతు ఇచ్చి, ప్రోత్సహించి కాంగ్రెస్‌కు ఇచ్చే ప్రాముఖ్యతను తగ్గించసాగింది.
- ఈ కాలంలోనే ముస్లింలీగ్, ఎం.ఎ జిన్నా వంటి నాయకులు ప్రజారాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు.
- 1945లో యుద్ధం సమయంలో రాయల్ నౌకాదళాన్ని ఐరవాడి దాటి వెళ్లింది
- భారతదేశంలో రెండవ ప్రపంచయుద్ధ సమయంలో ఏనుగులు సరుకులను ఎత్తిన విమానాల రకం – సి 46.

**ముస్లింలీగ్**


- ఏర్పడిన సంవత్సరం –1906
- ఏర్పడిన ప్రదేశం – ఢాకా
- ఏర్పాటు చేసిన వారు – ముస్లిం భూస్వాములు, నవాబులు
- ఇది బెంగాల్ విభజనను సమర్థించింది
- ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని కోరుకుంది
- తమ తమ బృందాలకు కొన్ని ప్రయోజనాలను సమకూర్చటం ద్వారా రాజకీయ నాయకులు అనుచర వర్గాన్ని ఏర్పరచుకునేలా ఇది ప్రేరేపించింది.
- ఉత్తరప్రదేశ్‌లోని ముస్లిం భూస్వాముల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ పార్టీకి 1930 వరకు పెద్దగా ప్రజల మద్దతు లేదు.
- అన్ని సభల్లోనూ ముస్లింలు మాత్రమే ఓటు వేసే ప్రత్యేక స్థానాలు ఏర్పాటు చేయాలని బ్రిటన్‌ను అది కోరసాగింది.
- చాలా ప్రాంతాల్లో హిందువులు అధిక సంఖ్యలో ఉన్నారు. కాబట్టి హిందువులే ఎన్నికవుతారని ప్రభుత్వంలో ముస్లింల ప్రయోజనాలను కాపాడటం కష్టమవుతుందని వాదించారు.
- ఈ వాదనను కాంగ్రెస్ కూడా అంగీకరించటంలో 1909 నుంచి ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలను ఏర్పాటు చేశారు.

**హిందూ మహాసభ ఆర్ఎస్ఎస్**

- హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం (ఆర్ఎస్ఎస్) ప్రజలను సమీకరించటానికి చురుకుగా పనిచేశాయి.
- కులం, వర్గాలను అధిగమించి హిందువులందరినీ ఏకం చేసి సామాజిక జీవితంలో సంస్కరణలు తీసుకురావాలని ఈ సంఘాలు ఆశించాయి.
- భారతదేశం అధిక సంఖ్యలో ఉన్న హిందువుల భూమి అన్న అభిప్రాయాన్ని కూడా వాళ్లు కలిగించారు.
- ఈ సంఘాల కార్యకలాపాలతో అనేక మంది కాంగ్రెస్ వాదులు కూడా ప్రభావితమయ్యారు.
- తమ సభ్యుల్లో లౌకిక అవగాహన పెంచటానికి కాంగ్రెస్ ఎంతో ప్రయత్నించింది.
- ముస్లిం ప్రజల్లో భద్రతాభావాన్ని పెంచి, ముస్లింలీగ్, హిందూ మహాసభ, ఆర్ఎస్ఎస్ వంటి సంస్థల కార్యక్రమాలు, సందేశాల ద్వారా వాళ్లలో కలుగుతున్న తప్పుడు అభిప్రాయాలను తొలగించటానికి కూడా కాంగ్రెస్ ప్రయత్నించింది.
- హిందువులు, ముస్లింలు రెండు దేశాల ప్రజలు కాదని భారతదేశంలో సమగ్ర భాగమని కాంగ్రెస్ వాదించేది.
- అయితే హిందువుల ఆధిపత్యం గురించి ముస్లింలీగ్‌కి ఉన్న భయాలను బ్రిటన్ ఆసక్తిగా వింటూ ముస్లింలకు భద్రత కల్పించటానికి సూచనలు చేయసాగింది.

**పాకిస్థాన్ తీర్మానం**

- ''సారే జహాసే అచ్ఛా హిందుస్థాన్ హమారా'' అనే కవిత రాసిన వారు – ''మహ్మద్ ఇక్బాల్ (ఉర్దూకవి)''
- మహ్మద్ ఇక్బాల్ 1930లో ముస్లింలీగ్‌కు అధ్యక్షోపన్యాసం చేస్తూ ''వాయవ్య ముస్లిం రాష్ట్రం'' ఆవశ్యకత గురించి మాట్లాడారు.
- హిందువుల ఆధిపత్యం పట్ల ముస్లింలీగ్ రెచ్చగొట్టిన భయాలను తొలగించటంలో కాంగ్రెస్ వైఫల్యం చెందటం వల్ల, బ్రిటిష్ పాలకులు 'విభజించి పాలించు' అనే విధానాన్ని అవలంబించటం వల్ల రాజకీయ వాతావరణం మారిపోయింది.
- 1940 మార్చి 23న ఉపఖండంలో ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న ప్రాంతాల్లో కొంత స్వయం ప్రతిపత్తిని కోరుతూ ముస్లింలీగ్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.
- అస్పష్టంగా ఉన్న ఈ తీర్మానం దేశ విభజనను కానీ, పాకిస్థాన్‌ను కానీ పేర్కొనలేదు.



- ఆ తర్వాత సంవత్సరంలో దీన్ని పాకిస్థాన్ తీర్మానంగా చెప్పడం మొదలు పెట్టారు.
- చర్చలు, సంప్రదింపులు మొదలయ్యి ఆగిపోవటంతో కొత్త దేశంగా పాకిస్థాన్ ఏర్పడటానికి మద్దతు పొందసాగింది.
- ముస్లింలీగ్ నాయకుడైన ఎం.ఎ జిన్నా డిమాండ్లను ఒప్పుకోవటం కాంగ్రెస్‌కు కూడా కష్టమవుతుంది.
- 1940 – 1946 మధ్య ప్రత్యేక దేశం ఆవశ్యకత, దాని ప్రయోజనాల గురించి ముస్లిం ప్రజలను ముస్లింలీగ్ ఒప్పించగలిగింది.
- హిందూ జమీందార్లు, వడ్డీ వ్యాపారస్థులు తమను దోచుకొని పరిస్థితి గురించి రైతులు కలలుకన్నారు.
- వ్యాపారస్థులు, ఉద్యోగార్థులు హిందువుల నుంచి పోటీ ఉండదని ఆశించారు.
- మరింత మత స్వాతంత్య్రం ఉంటుంది, తమకు కావలసిన విధంగా ప్రభుత్వాన్ని నడుపుకోవడానికి ముస్లిం సంపన్నుల నుంచి స్వేచ్ఛ లభిస్తుంది.
- 1942 – 1945 మధ్య కాలంలో కాంగ్రెస్ నాయకులు జైల్లో ఉన్న సమయంలో ప్రజల మధ్య తన ఆదరణను పెంచుకోవడానికి ముస్లింలీగ్ ఈ కాలాన్ని సద్వినియోగపరచుకుంది.
- బ్రిటిష్‌వాళ్లు భారతదేశం వదిలి వెళ్లేలా ఎవరు చేస్తారు?
- 1941 నాటికి జపాన్ ఆసియాలోకి విస్తరించసాగింది.
- భారతదేశ భూభాగాలకు కూడా ముప్పు ఏర్పడే ప్రమాదం ఏర్పడింది.
- జపాన్‌కు వ్యతిరేక యుద్ధంలో భారతీయులు కూడా పాల్గొనేలా బ్రిటన్ చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.
- 1942లో ''సర్ స్టాఫర్డ్ క్రిప్స్''ని భారతదేశం పంపించి గాంధీజీతో, కాంగ్రెస్‌తో రాజీ కుదుర్చుకోవలసిందిగా ఒత్తిడిని పెంచింది.
- వైస్రాయ్ తన కార్యనిర్వాహక వర్గంలో రక్షణ సభ్యునిగా భారతీయుడిని ముందుగా నియమించాలని కాంగ్రెస్ పట్టు బట్టడంతో ఈ చర్చలు విఫలమయ్యాయి.
- ఈలోగా 2వ ప్రపంచయుద్ధంలో బ్రిటన్‌కు మద్దతు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది.
- నాజీ సైన్యం సోవియట్ యూనియన్‌పై దండెత్తడంతో అది ఆందోళన చెందింది.
- ప్రపంచస్థాయిలో ప్రమాదాన్ని గుర్తించి, ఈ యుద్ధాన్ని అది ప్రజల యుద్ధంగా పేర్కొంది.
- ఇందుకు విరుద్ధంగా గాంధీజీ వంటి వాళ్లు బ్రిటన్ భారతదేశాన్ని విడిచి వెళ్లిపోతే అది సొంతంగా జపాన్‌ను ఎదుర్కో గలదని భావించారు.
- అమెరికా, యూరప్‌లో జపాన్ సాధించిన విజయాలు భారతీయులపై బలమైన ముద్రలు వేశాయి.
- ఐరోపా, వలస పాలకులు త్వరలోనే ఓడిపోతారని అనుకోసాగారు.
- జపాన్ ఆసియా దేశం, అది ఐరోపా వలస పాలకులను ఎదుర్కొనగలిగింది.
- తాము కూడా బ్రిటన్‌కు వ్యతిరేకంగా పోరాడి, గెలవగలమని భారతీయులు అనుకోసాగారు.
- ఆంగ్లేయులు ఉన్నత జాతికి చెందిన వాళ్లన్న భ్రమ బద్దలయింది.

ఇంకా ఉంది..